793) సామంతం/సామ

ప|| నీవుదేవుడవు నేనొకజీవుడ | ఈవిధి నిద్దరి కెంత అంతరువు ||

చ|| పొడమిన జగములు పుట్టెడి జగములు | గుడిగొనె మీరోమకూపములు |
యెడయక నీరూప మేమని ధ్యానింతు | అడరి మీవాడ ననుటే గాక ||

చ|| మునుపటి బ్రహ్మలు ముందరి బ్రహ్మలు | మొనసి మీ నాభిని మొలచేరు |
ఘనుడవు నిన్నే గతి నే దెలిసెద | అనువుగ మిముశరణనుటే గాక ||

చ|| సహజానందము సంసారానందము | ఇహము పరముగా నిచ్చేవు |
అహిపతి శ్రీవేంకటాధిప నీ కృప | మహిలో సేవించి మనుటే గాక ||